క్లుప్తంగా

పిచ్చిమొక్కల తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

రామగుండం: పట్టణంలోని సినిమా టాకీస్ పక్క వీధి ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్లపొదలతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై 7న సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బంది రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేశారు. కాలనీవాసులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం



బెల్టులు ప్రదానం చేస్తున్న అయిల రమేశ్

సుల్తానాబాద్: ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని మాజీ జెడ్పీటీసీ అయిల రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న గ్రౌండ్‌లో ఆదివారం ముగింపు ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా బాలికలకు, మహిళలకు కరాటే రక్షణ కవచంగా పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు షీల్డులు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మంకీ ఫీస్ట్ కుంపూ అకాడమీ మాస్టర్ జి.సతీశ్, కరాటే మాస్టర్ అమిరిశెట్టి తిరుపతి, మాస్టర్ సీహెచ్ మదన్‌కుమార్, వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చొప్పరి సుమన్, సెక్రటరీ మంద శ్రీనివాస్, ట్రెజరర్ సుంక వేణు ఉన్నారు.


నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇళ్లు



ముగ్గు పోస్తున్న మాజీ ఎంపీపీ సారయ్య

కాల్వశ్రీరాంపూర్: నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇళ్ల పథకం అని, కాంగ్రెస్ పేదల సొంతింటి కలను నెరవేర్చిందని లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి ప్రయోజనం పొందాలని మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ కోరారు. మండలంలోని తారుపల్లి గ్రామంలో ఆదివారం ఆయన ముగ్గుపోసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ సర్పంచులు లింగన్న, సతీశ్, సుజాత రమేశ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్‌లో ఆదివారం శ్రీదాసాంజనేయ స్వామి, గణపతి, సీతారామలక్ష్మణ పార్వతీదేవి, కుమారస్వామి ఆలయంలో స్థిర ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీమురళీధర్‌శర్మ, కమ్మల నారాయణశర్మ, రామాచారి ఆధ్వర్యంలో మూడురోజుల పాటు ఆలయలో హోమాలు నిర్వహించారు.

వాహనాల తనిఖీ

ఓదెల: మండలంలోని గుంపుల, గూడెం గ్రామాల్లో పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ ఆధ్వర్యంలో వాహనాలను ఆదివారం తనిఖీ చేశారు. వాహనాలను తనిఖీ చేసి, ధృవీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు.

రండి.. ఐటీఐలో చేరండి

- ఉపాధి కోర్సులే అధికం
- 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాల

సుల్తానాబాద్: ఐటీఐ కోర్సులతో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. 2025–26 ప్రభుత్వ, ప్రైవేట్, మైనార్టీ ఐటీఐలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఆధునిక సాంకేతికత కేంద్రాల్లో 2025 ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభించరు. జిల్లావ్యాప్తంగా పారిశ్రామిక విద్య కోసం విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నెల 2 నుంచి 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని అధికారులు పేర్కొన్నారు. గోదావరిఖని, రామగుండం, మంథని పారిశ్రామిక ప్రాంతం. పెద్దపల్లి, గోదావరిఖనిల్లో ప్రభుత్వ కళాశాలలు అందుబాటులో ఉన్నాయి. పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలతో పాటు ఆరు ప్రైవేటు కళాశాలున్నాయి. వీటిలో 1328 మంది చదువుతున్నారు.

కోర్సులు ఇవే..

ఫిట్టర్, ఎలక్ట్రానిక్, డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్, మిషనిస్టు, టర్నర్, కోర్సులు ఉన్నాయి. రైల్వే, సింగరేణి, ఎన్టీపీసీ, బీహెచ్‌ఈఎల్, హెచ్‌ఈఎల్, ఐడీఎల్, డీఆర్‌డీఏ, సీదాని సంస్థల్లో అప్రెంటిషిప్ పూర్తికాగానే జీవనోపాధికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి



ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో ప్రవేశాలకు ఈ నెల 2 నుంచి 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. జిల్లావ్యాప్తంగా ప్రవేశాలకు అవకాశం ఉంది. https://iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. మెరిట్ ఆధారంగానే సీట్ల ఎంపిక జరుగుతుంది. మరిన్ని వివరాలకు 97031 13881 నంబర్‌ను సంప్రదించాలి.

– వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, పెద్దపల్లి

చెరువు మట్టి తవ్వకాల్లో కొత్త నిబంధనలా?



మాట్లాడుతున్న పుట్ట మధు

మంథని: జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో మట్టి, ఇసుక తవ్వకాలను బంద్ చేస్తే మంథనిలో మాత్రం కొత్త రూల్స్ అమలు చేస్తూ అనుమతి ఇస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు విమర్శించారు. మంథనిలోని రాజగృహలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని సమీపంలోని రెడ్డి చెరువుల్లో 7 ఇటుక బట్టీల పేరిట 90లారీల మట్టిని తీసేందుకు పర్మిషన్లు పొంది 11రోజుల పాటు రాత్రి, పగలు అనే తేడా లేకుండా మట్టి తరలించారని ఆరోపించారు. జిల్లా మొత్తం ఒక రూల్ అయితే మంథనిలో మాత్రం కొత్త రూల్స్ అమలు చేస్తున్నారని విమర్శించారు. మంథనిలో అధికార పార్టీ అండతో అక్రమ దందాలు కొనసాగుతున్నాయన్నారు. మంథని నియోజకవర్గంలో కొనసాగుతున్న అక్రమ దందాలను అరికట్టడటంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేందుకు నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, నాయకులు తరగం శంకర్‌లాల్, మాచిడి రాజుగౌడ్, ఆరెపల్లి కుమార్, వేల్పుల గట్టయ్య, కనవేన శ్రీనివాస్, పుప్పాల తిరుపతి ఉన్నారు.

కార్మిక ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి



ప్రసంగిస్తున్న సూర్యం

గోదావరిఖని: కార్మిక హక్కుల సాధనకోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం యూనియన్ జిల్లా మహాసభ నిర్వహించారు. సభకు ముందు పోచమ్మ గుడి వద్ద నుంచి ప్రెస్‌క్లబ్ వరకు కార్మిక ప్రదర్శన కొనసాగింది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులపై దాడి జరుగుతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులను కేంద్రం పెంచుతోందని ఆరోపించారు. కార్మిక రాజ్యం కోసం కార్మికులంతా పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు నంది రామయ్య, తోకల రమేశ్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి, జాడి దేవరాజ్, గుమ్మడి వెంకన్న, పెండ్యాల రమేశ్, గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, గూడూరు వైకుంఠం పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని బీజేపీ యైటింక్లయిన్‌కాలనీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శశికుమార్ సూచించారు. యైటింక్లయిన్ కాలనీ బీఎంఎస్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన ఆదివారం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిరంతర కార్యక్రమాలు ప్రజలతో మమేకమై ఉండేలా నిర్వహించాలన్నారు. రానున్న రోజుల్లో మండలంలో, డివిజన్ల వారికి చేపట్టనున్న కార్యక్రమాలు వివరించారు. నాయకులు శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, వెంకటి, కుమార్‌గౌడ్, పాషా, శంకర్, అనిల్‌కుమార్, లక్ష్మీనారాయణ, సాయి ప్రణీత్, రమేశ్, సత్తయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



1999-2000 బ్యాచ్ విద్యార్థులు

రామగిరి: మండలంలోని కల్వచర్ల శ్రీవిద్యా భారతి పాఠశాలలో 1999–2000లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆపదలో ఉన్న స్నేహితులకు ఆర్థికసాయం అందిస్తామని, అలాగే పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. 25ఏళ్ల తర్వాత పాఠశాలలో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ గంట పద్మ, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు కొట్టె శ్రీనివాస్, శ్యాంసుందర్, కుమార్‌స్వామి, రాజేశ్, నీరజ, పూర్వ విద్యార్థులు కాట కవిత, కాట స్వప్న, రజిత, తిరుమల, శ్రీలత, సుజాత, మాధవి, సరస్వతి, ప్రభాకర్, అజయ్, సంపత్, రాజేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• అక్రమాలపై అధికారులు చొరవ చూపాలి

మంథని: చెరువుల్లో మట్టి తరలింపు అనుమతుల్లో జరుగుతున్న అక్రమాలపై అధికారులు చొరవ చూపాలని బీజేపీ సీనియర్ నాయకుడు కొండపాక సత్యప్రకాశ్ కోరారు. మంథని డివిజన్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఏడు చెరువుల్లో మట్టి తీసి ఇటుక బట్టీలకు తరలించడానికి కలెక్టర్ అనుమతి ఇచ్చారన్నారు. మంథని శివారులోని రెడ్డి చెరువులో 90ట్రిప్పుల మట్టిని తీసేందుకు అనుమతి తీసుకొని వందలాది లారీలు తరలిస్తున్నారని ఆరోపించారు. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అక్రమాలపై వెంటనే స్పందించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. అశోక్, ఇతరులు ఉన్నారు.

• ప్రాణాలు తీసేందుకు ట్రాక్టర్లు దూసుకొచ్చాయి

మంథని: ప్రాణాలు తీసేందుకు రెండు ట్రాక్టర్లు తన పైకి దూసుకొచ్చాయని.. దీంతో కిందపడి గాయపడినట్లు మంథనికి చెందిన ప్రముఖ న్యాయవాది, మాజీ ఏజీపీ శశికాంత్ కాచే తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తమ్మిచెరువు కట్ట ప్రాంతంలో బైక్‌పై ఇంటికి వెళ్తుండగా జేబీఎస్ పాఠశాల ముందు వైపు నుంచి వచ్చిన రెండు ట్రాక్టర్లు తనను ఢీకొనేందుకు ఉద్దేశపూర్వకంగా మీదకు దూసుకువచ్చాయని తెలిపారు. కిందపడిపోవడంతో శరీరంపై గాయాలైనట్లు పేర్కొన్నారు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని స్థానిక ఎస్సైతో పాటు పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పెద్దపల్లిరూరల్: పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వివాహిత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్‌రావు వివరాల ప్రకారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌కు చెందిన బొడ్డుపల్లి రజిత(30) 8ఏళ్ల క్రితం రవికుమార్‌ను వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు పిల్లలు. వ్యవసాయకూలీలుగా పనిచేస్తూ జీవిస్తున్నారు. ఈనెల 6న భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో 7న ఉదయం రజిత ఇంట్లో గడ్డి మందు తాగింది. గమనించిన మృతురాలి భర్త మొదట పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యంకోసం కరీంనగర్, అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 9గంటలకు మృతిచెందింది. మృతురాలి తండ్రి కొత్తకొండ పోషం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తా



అభినందిస్తున్న పుట్ట మధు

మంథని: రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి 6 వరకు నల్గొండ జిల్లాలోని నకిరేకల్‌లో జరిగిన 47వ రాష్ట్రస్థాయి జూనియర్స్ బాయ్స్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో మంథనికి చెందిన యువకుడు ప్రతిభ కనబరిచాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర జట్టు విభాగంలో మంథని మండలం మైదుపల్లికి చెందిన గడ్డం రజిత–రాజేశ్ దంపతుల కుమారుడు విజ్ఞతేజ బంగారు పతకం సాధించాడు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు విజ్ఞతేజను సన్మానించారు. మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, గడ్డం రాజేశ్ ఉన్నారు.

ఉచిత కంటివైద్య శిబిరానికి స్పందన



శిబిరంలో వృద్ధులు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో ఆదివారం ఆలయ ఫౌండేషన్ నేతృత్వంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు. అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రికి పంపి శస్త్ర చికిత్సలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీ సర్పంచులు సతీశ్, రమేశ్, డాక్టర్లు గోపి, సంధ్య, సీతవో రమేశ్, ఇన్‌చార్జి పరికిపండ్ల నరేశ్, నేతాజీ, తిరుపతి, సాయి వేణి, సతీశ్, శ్రావణ్, రాజు, రాకేశ్ పాల్గొన్నారు.

కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



ఓదెల: కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడిగా కొలనూర్ గ్రామానికి చెందిన మద్దెల శ్రీనివాస్ ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కేటీఆర్ యువసేనను బలోపేతం చేస్తానన్నారు. తనకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈనెల10లోగా దీర్ఘకాలిక విత్తనం వేయాలి

ఎలిగేడు: దీర్ఘకాలిక విత్తనాలు వేసే రైతులు జూన్ 10లోగా విత్తనాలు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి సూచించారు. మండల కేంద్రంలో వానాకాలం సీజన్లో వేసుకునే విత్తనాలపై ఆదివారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వరిపంటలో విత్తన రకం ఒకటే ముఖ్యం కాదని, విత్తే సమయం, సాగు యాజమాన్య పద్ధతులు ముఖ్యమని వివరించారు. దీర్ఘకాలిక రకాలను జూన్ 10వ తేదీ వరకు, మధ్యకాలిక రకాలను జూన్ 25 వరకు, స్వల్పకాలిక రకాలను జూలై 5 తేదీ వరకు నార్లు పోసుకోవాలని సూచించారు.

వెంకట్రావుపల్లిని ప్రత్యేక వార్డుగా ఉంచండి



ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామాన్ని రామగుండం కార్పొరేషన్‌లో విలీనం చేసిన సందర్భంగా ఆదివారం గ్రామ మాజీ ఎంపీటీసీ శనిగరం తిరుపతి కాంగ్రెస్ నాయకులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌ను కలిశారు. వెంకట్రావుపల్లిని ప్రత్యేక వార్డుగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సానుకులంగా స్పందించి గ్రామాన్ని ప్రత్యేక వార్డుగా ఉంచేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తిరుపతి తెలిపారు. కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, మాజీ కార్పొరేటర్ శంకర్‌నాయక్, జక్కుల దామోదర్‌రావు, రాములు, సత్యనారాయణరెడ్డి, రాజేశం ఉన్నారు.



జూలపల్లి: మండల కేంద్రంలో నిర్మిస్తున్న రహదారిని మట్టి తవ్వి చాలారోజులు గడుస్తున్నా నిర్మాణం పూర్తి కావడం లేదు. వాహనదారులు రోడ్డు కింద కయ్యిలో పడిపోయే ప్రమాదం ఉంది. రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి, ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

మార్కెట్‌లో మృగశిర కార్తె సందడి



గోదావరిఖని: చేపల మార్కెట్‌లో సందడి



కమాన్‌పూర్: గుండారం రిజర్వాయర్ వద్ద..



సుల్తానాబాద్ మార్కెట్లో..



గోదావరిఖనిటౌన్: చేపలు కొంటూ..

గోదావరిఖని: మృగశిర కార్తె సందర్భంగా స్థానిక చేపల మార్కెట్‌లో సందడి నెలకొంది. పెద్దసంఖ్యలో ప్రజలు చేపలు కొనడానికి పోటీపడ్డారు.

కమాన్‌పూర్: మృగశిర కార్తెను పురస్కరించుకొని ఆదివారం చేపలకు డిమాండ్ పెరిగింది. మండల పరిధిలోని గుండారం రిజర్వాయర్‌తో పాటు పలు చెరువుల్లో నీరు ఉండడంతో మత్స్యకారులు చేపలు పట్టేందుకు వీలు లేకుండా పోయింది. చేపలు కొనుగోలు చేయడానికి ప్రజలు చెరువుల వద్దకు తరలివచ్చారు. పూర్తి స్థాయిలో చేపలు దొరక్కపోవడంతో నిరాశతో ఇంటిముఖం పట్టారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలో చేపల మార్కెట్ ఆదివారం కళకళలాడింది. మృగశిర కార్తె ప్రారంభం అవుతుండడంతో ప్రజలు చేపలు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. వాటిని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు ధరలు పెంచి విక్రయించారు. బొమ్మ చేప కిలోకు రూ.500–600, బొచ్చె చేప కిలోకు రూ.250–350 వరకు విక్రయించారు.

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని పలు కూడళ్లలో చేపల అమ్మకాలు జోరందుకున్నాయి. చేపల వ్యాపారులు పలు రకాల చేపలను ఎక్కువ రేటుకు విక్రయించారు.

మంథని: మంథని మార్కెట్‌లో చేపల కోసం పెద్ద ఎత్తున జనం ఎగబడ్డారు. మంథనితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జనం తరలిరావడంతో సందడిగా మారింది.

కాల్వశ్రీరాంపూర్: మండలంలో చేపల విక్రయాలు జోరుగా జరిగాయి. చేపల రకాలు బట్టి రూ.100 నుంచి రూ.300 వరకు విక్రయించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన



జూలపల్లి: బడిబాటలో ఉపాధ్యాయులు



ఎలిగేడు: ధూళికట్టలో బడిబాట

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎంలు లచ్చయ్య, అనంతరెడ్డి, రవీందర్, సునీత, ప్రదీప్‌కుమార్, రాజన్న, సీఆర్‌పీలు సతీశ్, తిరుమల ఉన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రం పరిధిలోని ధూళికట్టలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, కుమారస్వామి, రాములు, పిడి శ్రీనివాస్ ఉన్నారు.

వెలగని వీధిదీపాలు.. అంధకారంలో కాలనీలు



రామగుండం: పట్టణ పరిధిలోని పలు డివిజన్లలో కొంతకాలంగా వీధిదీపాలు వెలగకపోవడంతో పలు కాలనీలు అంధకారంలో మగ్గుతున్నాయి. పట్టణంలోని పోచమ్మవాడ, కేజీఎన్ ఫంక్షన్ హాల్ వీధి, భీమయ్యకాలనీ, ఈఎస్ఐ కాలనీ, అబాది రామగుండం ప్రధాన రహదారి తదితర కాలనీల్లో వీధిదీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రివేళల్లో ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీనికి తోడు ఇటీవలి కాలంలో దొంతుల రాజయ్య, బీ–కాలనీలోని ఏఈ క్వార్టర్, పోచమ్మవాడలోని మాడిశెట్టి రవీందర్, ఇందిరానగర్‌లోని కాటం శ్రీనివాస్‌గౌడ్ తదితర ఇళ్లలో గుర్తు తెలియని వ్యక్తులు వరుస చోరీలకు పాల్పడుతుండడతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ వరుస ఘటనలు పోలీసులకు సవాల్‌గా మారాయి. దీనిపై కార్పొరేషన్ అధికారులు స్పందించి వీధిదీపాలు బిగించి కాలనీవాసులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.